సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 26 ఫిబ్రవరి 2025 | పేజీలు 10

## హంస, చిలక వాహనాలపై శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్ల హంస. చిలుక వాహనలపై ఊరేగారు. శివయ్య భక్తులు శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తన్మయం పొందారు. శ్రీకాళహస్తి పట్టణం నాలుగు మాడవీధులలో కోలాటాలు. భజనలు. వివిధ కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.





## జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు సమర్పణ

### పట్టువస్త్రాలు సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్‌లతో కలసి పట్టువస్త్రాలను సమర్పించారు. శ్రీకాళ హస్తీశ్వర స్వామి అమ్మవార్లకు మిగతా 8లో

## వైభవంగా కళ్యాణవెంకటేశ్వర స్వామి రథోత్సవం

### భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన మంగళవారం ఉదయం



శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు రథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 8.40 నుండి 9.40 గంటల వరకు మిగతా 2లో







## స్వర్ణరథంపై ఊరేగిన కల్యాణ శ్రీనివాసుడు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 4గంటలకు స్వర్ణరథోత్సవం కన్నుల పండుగగా జరిగింది.శ్రీదేవి భూదేవి సమేత కల్యాణవేంకటేశ్వరస్వామి ధగధగ మెరిసిపోతున్న స్వర్ణ రథాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో బంగారు, మణులు, సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం.వాహనసేవలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థాన సాంస్కృతిక కార్యక్రమంలో ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి విద్యార్థిని

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యానగర్‌లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్



కళాశాలలో తృతీయ సంవత్సరం ఎ.ఐ.డి.యస్ విభాగంలో విద్యను అభ్యసిస్తున్న పిండి గాయత్రి సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీశైల దేవస్థానం నందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమములో పాల్గొనడం జరిగిందని కల్చరల్ క్లబ్ ఇంచార్జ్ పి.వలి బాష తెలియజేసారు. పి. గాయత్రి ఆ కార్యక్రమంలో భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల సన్నిదిలో ధర్మపథం కార్యక్రమంలో భాగంగా కళారాధన వేదిక పై భారత నాట్యం ప్రదర్శించినందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖ వారిచే ప్రశంసా పత్రం అందుకున్నారని తెలియజేసారు. ఈ విద్యార్థిని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి మరియు అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

## కోటలో పుష్కలంగా భూగర్భ జలాలు

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలో పుష్కలంగా భూగర్భ జలాలు ఉన్నట్లు తిరుపతి జిల్లా జియాలజిస్ట్ వై.నవీన్ పేర్కొన్నారు. మంగళ



వారం కోట మండలం లోని కోట, మంజువాక గ్రామాల్లోలో భూగర్భ జలాలను అంచనా వేశారు. మండల కార్యాలయం వద్ద ఉన్న ఫీజో మీటర్‌ను తనిఖీ చేశారు. ఇక్కడ 2.1 2మీటర్ లోతులో భూగర్భ జలం ఉన్నట్లు పేర్కొన్నారు. వంజివాకలో 2.63 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నట్టు గుర్తించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా భూగర్భ జలాలను గుర్తించినట్లు నవీన్ పేర్కొన్నారు. కరువు మండలాల ఎంపికలో ఫీజో మీటర్ రీడింగులు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌లో భాగంగా తనిఖీలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## జ్ఞాన జ్యోతి ఆరు రోజుల శిక్షణా తరగతులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని ఎస్ఏఎల్‌సిఈయఫ్ హైస్కూల్‌లో జరిగిన జ్ఞాన జ్యోతి



శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి.శ్రీనివాసులు, ఐసిడిఎస్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌లు సంయుక్తంగా నిర్వహించిన ఈ జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎం.పీ.డీఓను ఎంఈఓ నజీమ్ అలీ ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాకాడు మండల ఎంఈఓ నజీమ్ అలీ, పాఠశాల హెచ్.ఎం ప్రవీణ్ కుమార్, ఆర్పీలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశక్తి పీఠాన్ని సందర్శించిన గగన్ పాఠశాల విద్యార్థులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ తాటితోపు వద్ద ఉన్న గగన్ పాఠశాల యాజమాన్యం దేవాలయ సందర్శన అనే కార్యక్రమంలో భాగముగా ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపకులను తీసుకొని రాయలచెరువులో స్వయంభుగా వెలసిన శ్రీ శక్తి పీఠాన్నిసందర్శించారు. పీఠం మేనేజర్ ప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులకు పీఠము దేవతల విశిష్టత తెలియజేశారు. అనంతరం మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధిశ్వరి రమ్యానంద భారతి స్వామిని విద్యార్థినీ విద్యార్థులకు హిందూ ధర్మములో దేవాలయ సందర్శన చేయడం వలన మనకు కలిగి లాభాలు, సంస్కృతి సాంప్రదాయాల గురించి, మహా శివరాత్రి పర్వదినం విశిష్టత వివరిస్తూ అందరినీ ఆశీర్వదించారు.



# వైభవంగా కళ్యాణవెంకటేశ్వర స్వామి రథోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి రథాన్ని దర్శించిన వారికి జన్మాది



దుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది. రథస్తుడైన మాధవుడిని దర్శిస్తే పునర్జన్మ ఉండదని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఎస్ఇ మనోహరం, ఇఇ జగనోహ్మన్ రెడ్డి, విజివో సదాలక్ష్మీ, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బందోబస్తు ఏర్పాట్లపై సీఐ సూచనలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటుపల్లిలో



ప్రదోష క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 26వ మహాశివరాత్రి పురస్కరించుకొని బందోబస్తు ఏర్పాటులపై స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి పోలీసులకు పలు సూచనలు ఇచ్చారు.మంగళవారం ఆలయ ప్రాంగణంలో బందోబస్తు ఏర్పాట్లు,తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై పోలీసులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎక్కడ కూడా క్యూలైన్లలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసులకు సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ దర్శనం అనంతరం వేలుపలకు వచ్చే భక్తులను గుడి లోపలికి క్యూలైన్లో పంపకూడదన్నారు. ఈ విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండి క్యూలైన్లలో భక్తులు సజావుగా సాగేలా చూడాలన్నారు.అలాగే మూలవిరాట్ దర్శనం వద్ద భక్తులు ఎక్కువసేపు నిలబడకుండా ముందుకు పంపే బాధ్యత కూడా పోలీసులపై ఉందన్నారు.కాగా మహాశివరాత్రి ప్రశాంత వాతావరణంలో జరగడానికి దాదాపు 50 మంది పోలీసులను ఏర్పాటు చేశారు. ఇందులో ఇద్దరు ఎస్ఐలు, పలువురు హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోంగార్డులు ఉన్నట్టు సీఐ మురళి వివరించారు. కాగా నాగలాపురం, సత్యవేడు ఎస్సైలు సునీల్, రామస్వామి పర్యవేక్షణలో బందోబస్తు కొనసాగనున్నాయి.

## మురుగునీటి కాలువల్లో చెత్త వేస్తే జరిమానాలు

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని మురుగునీటి



కాలువల్లో ఎవరైనా చెత్త వేస్తే జరిమానాలు విధించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని సప్తగిరి నగర, యశోదానగర్, ప్రశాంత్ నగర్, రైల్వే కాలని తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. భూగర్భ డ్రైనేజీ కాలువలు ఓవర్ ఫ్లో అవుతున్నాయని పిర్యాదు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ మురుగునీటి కాలువల్లో చెత్తాచెదారం వేయడం వలన కాలువల్లో ఇరుక్కు పోవడంతో ఓవర్ ఫ్లో అవుతున్నాయని సిబ్బంది తెలిపారన్నారు. ప్రజలు అవగాహనతో వ్యవహరించాలని చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా చెత్త వేస్తే జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని అన్నారు. ఎక్కడైనా భూగర్భ డ్రైనేజీ కాలువలు ఓవర్ ఫ్లో ఐతే సిబ్బంది వెంటనే పరిష్కరించాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్వాహణకై ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారులు ప్రతి నిత్యం పర్యవేక్షణ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డి.ఈ.ప్రసాద్, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# టీడీఆర్ బాండ్ల ధ్రువీకరణ వేగవంతం చేయండి

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టీడీఆర్ బాండ్ల ధ్రువీకరణ పనులు వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. టి.డి.ఆర్. బాండ్ల ధ్రువీకరణ, స్థల యాజమానుల గుర్తింపు, ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్, ఫైళ్ల పరిష్కారం తదితర అంశాలపై టౌన్‌ప్లానింగ్ అధికారులు, కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ టి.డి.ఆర్. బాండ్లు అందేలా వారి యొక్క ధ్రువపత్రాలు పరిశీలన చేయాలని అన్నారు. మీరు స్వయంగా వెళ్లి స్థల యజమానిని గుర్తించి పరిశీలన చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఒక ప్రత్యేక లాగిన్ చేయించి, రిజిస్టర్ చేయించాలని అన్నారు. టి.డి.ఆర్. బాండ్లు దృవీకరణలో పారదర్శకంగా వ్యవహరించాలని, ఏదైనా పొరపాట్లకు తావిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా చూడాలని అన్నారు. నగరంలో అనధికార భవన నిర్మాణాలు జరకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల పర్యవేక్షణ మనందరి బాధ్యతగా పని చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్. ఫైళ్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి. మాహాపాత్ర, ఏ.సి.పి.లు బాలాజి, మూర్తి, టి.పి.బి.ఓలు మధు, వంశీ, ప్లానింగ్ కార్యదర్శులు, రోడ్డు ఇన్చార్జి లు తదితరులు ఉన్నారు.



# ముగ్గురు దొంగల అరెస్టు.. 9 బైకులు స్వాధీనం..

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట సీఐ మురళీ క్రిష్ణ, ఆధ్వర్యంలో మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఇద్దరు దొంగలను అరెస్టు చేసి కేసు నమోదు చేసి వివరాలను తెలియ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో పార్కు చేసిన బైకులను దొంగ తనాలకు పాల్పుడుతున్న ముగ్గురిని ఎస్ఐ బ్రహ్మనాయుడు పట్టుకొని విచారించాగా వారి వద్ద నుండి 9 బైకులు ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి విలువ రూ.6.65లక్షల ఇందులో 6 బైకులు సూళ్లూరుపేట కి సంబందించినవి దొరవారిసత్రం, చెన్నై పరిసర ప్రాంతాలకు చెందినవని తెలిపారు. పట్టు బడిన ముగ్గురు పాత నేరస్తులు. ఇద్దరు బాపూజీ కాలనికి చెందిన ఇట్టా మహేంద్ర, షేక్ జామ్, కంకి వంశీ, తోట కట్ల గ్రామం, వీరు, మాదకద్రవ్యాలకు అల వాటు పడి దొంగతనాలకు పాల్పుడుతున్నట్లు తెలిపారు. వీరిని చాకచక్యంగా పట్టుకున్న చిరంజీవి, సురేష్, శ్రీనివాసులును నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు అభినందించారు.



# సజ్జన్ జిందాల్‌కు దశాబ్దపు వ్యాపార నాయకుడు అవార్డు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** 2025-జెఎస్‌డబ్ల్యు గ్రూప్ ను ప్రపంచ సమ్మేళనంగా విస్తరించడంలో ఆయన చేసిన పరివర్తన నాయకత్వానికి గుర్తింపుగా, జెఎస్‌డబ్ల్యు గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్‌కు 15వ ఎఐఎంఎ మేనేజింగ్ ఇండియా అవార్డులలో 'దశాబ్దపు వ్యాపార నాయకుడు' గౌరవం లభించింది. ఈ అవార్డును తిరుపతిలో జరిగిన ఒక కార్యక్రమం లో కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, గౌరవ అతిథి వాణిజ్యం, పరిశ్రమలుబీ ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమక్షంలో జిందాల్‌కు ప్రదానం చేశారు. ఈ ప్రశంసా పత్రాన్ని కేపీఎంజీ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యెజ్డి నాగ్‌పోర్‌వాలా చదివారు. జిందాల్‌నాయకత్వంలో, జెఎస్‌డబ్ల్యు గ్రూప్ అద్భుతమైన వృద్ధిని సాధించింది, దాని ఆదాయాలు 24 బిలియన్లకు రెట్టింపు అయ్యాయి. ఆయన వ్యూహాత్మక దృక్పథం, తన వార్షిక ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని దాదాపు మూడు రెట్లు పెంచి 39 మిలియన్ టన్నులకు చేరు కొంది, అదే సమయంలో పునరుత్పాదక ఇంధనం, సిమెంట్ తయారీలో ఆ గ్రూప్‌ను ప్రధాన శక్తిగా స్థాపించింది. జెఎస్ డబ్ల్యు గ్రూప్‌ను భారతదేశ మౌలిక సదుపాయాల ఆధునీకరణ చొరవలతో అనుసంధానించడంలో జిందాల్ కీలక పాత్రను ఈ అవార్డు గుర్తిస్తుంది. ఆయన నాయకత్వంలో, జెఎస్‌డబ్ల్యు భారతదేశ ఓడరేవుల రంగంలో రెండవ అతిపెద్ద ప్రైవేట్ సంస్థగా అవతరించింది, అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు, సైనిక డ్రోన్‌లు వంటి భవిష్యత్తు-కేంద్రీ కృత రంగాలలోకి కూడా అడుగుపెట్టింది. ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మేనేజింగ్ ఇండియా అవార్డులు భారతదేశ వ్యాపార రంగానికి అత్యుత్తమ సహకారాన్ని జరుపు కుంటాయి. ఈ 15వ ఎడిషన్ అవార్డుల కోసం ప్రముఖ అవార్డు గ్రహీతలు, పరిశ్రమ నాయకులు, ఆఫీస్ బేరర్‌లను ఈ వేడుక ఒకచోట చేర్చింది.



# మహాశివరాత్రి వేడుకలకు మల్లప్పకొండ

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రాంతంలో ప్రతి ఏటా ఎంతో వైభ వంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించే మహాశివరాత్రి వేడుకలకు మండలంలోని మల్లప్పకొండ శివరాత్రి వేడుకల కు సర్వం సిద్ధమై ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో మల్లప్పకొండపై భక్తులకు అన్ని సౌక ర్యాలను కల్పించినట్లు గుడిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు బాబు నాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మల్లప్ప కొండ పై బుధవారం, గురువారం శివరాత్రి వేడుకలకు మూడు రాష్ట్రాల నుండి భక్తులు తండోపతండాలుగా భక్తిశ్రద్ధలతో వస్తారని వారికి అన్ని విధాల సౌకర్యాలను కల్పించాలని ఉద్దేశంతో పోలీస్ సిబ్బం దితో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామని, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మల్లప్పకొండపైకి వచ్చే భక్తులకు బస్సు సౌకర్యాలను కూడా కల్పించమన్నారు. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు.



# రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ న్యాయబద్ధమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తాం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ న్యాయబద్ధమై న డిమాండ్ల కొరకు పోరాటం చేస్తామని ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్ అసోసియేషన్ నాయకులు మురళీధర్, విజయ్‌కుమార్, కేశేశర్మ, కళ్యాణ సుందరం అన్నారు. తిరుపతిలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 80ఏళ్ల తర్వాత పెన్షన్ 5శాతం పెంపు అన్యాయమని, ప్రతి 5 సంవత్సరాలకు పెన్షన్ పెంచాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స వెంటనే అమలు చేయాలని అనారోగ్యంతో ఉన్నవారికి రైల్వే శాఖ రెఫరల్ ఆలస్యం అవుతున్నాయని, ఫిక్స్‌డ్ మంత్లీ అలవెన్స్ నెలకు రూ.3,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ చెల్లింపు చెల్లింపు చట్టం, 1972 ప్రకారం చెల్లించడం లేదని,కొత్త 1993 రైల్వే సర్వెంట్స్ పెన్షన్ రూల్స్ ప్రకారం మాకు సగటున 2-3 లక్షలు తక్కువగా రైల్వే శాఖ చెల్లిస్తుందినీ, మా అసోసియేషన్ మొత్తం747 జీవితకాల సభ్యత్వంతో హక్కులు సాధిం చేందుకు నడుం బిగించామన్నారు. ఎక్కువ మంది రిటైర్డ్ స్టేషన్ మాస్టర్‌లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి, రైల్వే మంత్రి, రైల్వేబోర్డు ఛైర్మన్, రైల్వే బోర్డులోని అనేక మంది సభ్యు లకు ఉన్నతాధికారులకు మా డిమాండ్లపై ప్రాతినిధ్యాలు, వినతులను సమర్పించామన్నారు. ఆల్‌ఇండియా రిటైర్ స్టేషన్‌మాస్టర్ అసోసియే షన్ ప్రెసిడెంట్ సెక్రటరీ మురళీధర్, విజయ్ కుమార్ తిరిగి ఎన్నికైనట్లు తెలిపారు.



# సృజనాత్మకమైన బోధనను అందించండి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** అంగన్వాడిలోని పిల్లలకు సృజనాత్మక మైన బోధనలు అందించేందు కు ప్రతి ఒక్క రు సంసిద్ధంగా ఉండాలని మండల అభి వృద్ధి అధికారి నీలకంఠేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పెనుమూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడి శిక్షణ కార్యక్రమాలను ఆయన సందర్శించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ అంగన్వాడీ కార్య కర్తలకు ఏర్పాటు చేసిన శిక్షణలో నేర్చుకున్న మెలకువలను క్షేత్ర స్థాయిలో అమలుపరచాలని, రాబోవు విద్యాసంవత్సరంలో అంగన్వాడి పిల్లల్లో చదువుపట్ల మంచి నైపుణ్యంతో కలిగిన విద్యాభ్యాసాన్ని పిల్లలకి అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, ఎంఈఓ-2 భాస్కర్ నాయుడు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం వార్షికోత్సవం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పరిధిలోని తొండవాడ పంచా యతీలో ప్రతిష్టించబడి ఉన్న ఉగ్రప్రత్యంగిరా కాళీపీఠం 16వ వార్షి కోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం ఉగ్ర ప్రత్యంగిరా కాళిఅమ్మవారికి, ఆంజనేయస్వామి వారికిసుగంధ ద్రవ్యాలతో అభి షేకం నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాల కట్టి బంగారం ఆభరణములు,సువాసనలు గొలిపేపుష్పాలతో అలంకరించి, ధూప, దీప, నైవేద్య, కర్పూరహారతులు ఇచ్చి, ప్రాతఃకాలార్చన నిర్వహిం చారు. అనంతరం పూజారి సూరిస్వామి ఆధ్వర్యంలో వేద పండితు లు జి.సీతారామ శర్మ బృందం వారిచే ప్రత్యంగిరా మూలమంత్ర హెూమములు, శరభేశ్వర హెూమం నిర్వహించి, లక్ష కుంకు మార్చన ప్రారంభించి సాయంత్రం 5గంటలకు లక్ష కుంకుమార్చన పూర్తి చేసారు.అనంతరం ప్రదోషకాల పూజ,నైవేద్యం హారతి ఇచ్చి, పూజారి శివశంకర్ ప్రసాద్, వడ్డీ కాసుల రామమూర్తి నాయుదు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా ఎం. రవి నాయుడు, ధర్మినేని జగదీష్ ప్రసాద్, ఎర్రకోటి జయకృష్ణ వ్యవహరించారు.



ముల్లోకాల సంరక్షకుడు..
గంగను తలపై ధరించిన దేవదేవుడు..
నాట్యం చేసే నటరాజు..
ఆ గౌరీ శంకరుల ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ..
ఆ పరమేశ్వరుని అనుగ్రహం
మీ పై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా
కోరుకుంటూ..

మహా శివరాత్రి
శుభాకాంక్షలు



శివ పరమాత్ముని సేవా భక్తులు
చిత్తూరు.

# ఎమ్మెల్యేగా అసెంబ్లీకి రావాలని తెలియని వ్యక్తి వైఎస్ జగన్

**– 11 మందితో ప్రతిపక్ష నేత ఎలా అవుతారు**
**– అసెంబ్లీలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** అసెంబ్లీలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గత ప్రభుత్వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, వైకాపా ఎమ్మెల్యేల తీరును ఎండగట్టారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి రావాలని తెలియని వ్యక్తి వైయస్ జగన్ 11 మంది ఎమ్మెల్యేలతో ఎలా ప్రతిపక్ష నేత హెూదా అడుగుతారని ప్రశ్నించారు. మంగళవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు. 11 మంది ఎమ్మెల్యేలతో ప్రతిపక్ష నేత పదవి కోసం గవర్నర్ను బెదిరించడం రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. 11 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో ముఖం చూపించలేక.. రాని పదవిని అడిగి బయటికి వెళ్లిపోయారన్నారు. చిన్నప్పుడు మార్కుల కోసం మారం చేసేవాడని విన్నాను.. ఇప్పుడు ప్రతిపక్ష నేత పోస్ట్ కోసం మారం చేస్తే కుదరదన్నారు. గవర్నర్ ను బెదిరిస్తే శాసనసభలోని 164 మంది ఎమ్మెల్యేలు బెదురుతారని అనుకున్నారేమో.. ఇక్కడ సుదీర్ఘ అనుభవమున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నాడు ప్రజలకు మంచి చేయలేదు కాబట్టే ప్రజలు ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా 11 మందికి పరిమితం చేశారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా, అభివృద్ధి పంథాలో ముందుకు సాగుతుందన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజలకు మంచి పనులు చేయాలి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని.. ఎమ్మెల్యేలు అడిగిన ప్రతి అంశాన్ని మంత్రులు తీరుస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో నాపై పోటీ చేసిన వ్యక్తి ఆర్టీసీ వైస్ చైర్మన్ గా పనిచేసిన చిత్తూరుకు ఒక్క బస్సు తేలేదని.. నేను అడిగితే మా మంత్రి గారు 36 బస్సులు ఇచ్చారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే దీపం2 అమలు చేశామని, ఉచిత ఇసుక అందిస్తున్నామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పారు. గత ప్రభుత్వం నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేసిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి, నిధులు, కంపెనీలు తేవడానికి ముఖ్యమంత్రి ఇటీవల దావాస్ పర్యటనలో ఎంత శ్రమించారో మనందరికీ తెలిసిందే అన్నారు. టెస్లా కార్ల పరిశ్రమను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని ఆలయాల్లో పనిచేసే అర్చకులకు, నాయీ బ్రాహ్మణులకు వేతనం పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానదే. అందుకే ఈ శివరాత్రికి అర్చకులు, నాయీ బ్రాహ్మణులు కూటమి ప్రభుత్వం ఎలాంటి ఆటంకాలు లేకుండా అభివృద్ధి పనులు చేపట్టేలా ఆశీర్వదిస్తూ ప్రత్యేక పూజలు చేయాలని పిలుపునిచ్చారు.



# బంగారు నగలతో స్వామి అమ్మవారు ఊగేరింపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి. జ్ఞాన ప్రసూనంబ ఉత్సవ మూర్తులకు పలు రకాలు బంగారు నగలు. వజ్రాలు వైడూర్యాలు. బంగారు నగలతో అలంకరించి భక్తులకు శ్రీ కాళహస్తి పట్టణ ప్రజలకు దర్శనం ఇవ్వడం జరిగింది.







# సీఎం సభస్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమం నారా చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా జీడి నెల్లూరు మండలంలో పెన్షన్లు పంపిణీ నేపథ్యంలో మంగళ వారం జీడి నెల్లూరు హరిజన వాడ, రామా నాయుడు పల్లిలో సభా వేదిక,హెలిప్యాడ్ ఏర్పాటుకు సంబంధించి ముందస్తు ఏర్పాట్ల పై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పి. వెంకటేష్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్ పి మణికంఠ చందోలుతో కలసి పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, కాన్వాయ్ నిర్వహణ, ప్రజా వేదిక, పెన్షన్ పంపిణీ కి లబ్ధిదారుల ఎంపిక సంబంధిత అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త జిల్లా కలెక్టర్,ఎస్ పి తో చర్చించారు.ఈ ఏర్పాట్లు పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, అడిషనల్ ఎస్.పి శివానంద కిషోర్,పి ఆర్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీదేవి, చిత్తూరు ఆర్డీఓశ్రీనివాసులు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఇస్మాయిల్, డీఎస్పీ సాయినాథ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


# పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలి : జేసీ



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలి అని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో స్వయంగా వెళ్లి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. ఎండార్స్మెంట్లను జాగ్రత్తగా అప్లోడ్ చేయాలని తెలిపారు. సరైన పరిష్కారం చూపగలిగితే రీ ఓపెన్ కేసుల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. పదే పదే రీ ఓపెన్ అవుతున్నా కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జిదారులు వారి సమస్యకు పరిష్కార దిశగా గ్రీవెన్స్ రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్తి స్థాయిలో పరిష్కార%శీ% చూపాలని అన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసుకోవాలని తెలిపారు. సున్నా పేదరికం లక్ష్యంగా నిర్వహిస్తున్నటువంటి పి 4 సర్వే పక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఎంపిడిఓ లు, మున్సిపల్ కమీషనర్ లు పి4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ , పార్ట్నర్షిప్) పాలసీ కి సంబందించి వెనుకబడిన గ్రామాలలో సర్వే ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలోని 0, 6 సంవత్సరపు పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియను సంబంధిత మండలాలలో వేగవంతం చేయాలని తెలిపారు. సిడిపిఓలు పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి రైతు సేవా కేంద్రం లో గ్రామ వ్యవసాయ సహాయకులు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ పోర్టల్ నందు రైతు నమోదు కార్యక్రమ ప్రక్రియను 95 శాతం పూర్తయిందని, మిగిలిన 5 శాతం ఐడి క్రియేషన్ పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ పథకం ఇప్పుడు హెల్త్ కార్డుగా మార్చబడిందని ఇందులో నమోదు చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఐదు లక్షల రూపాయల ఆరోగ్య బీమా పొందే సదుపాయాన్ని కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ప్రసంగం ప్రజలకు భరోసా ఇచ్చింది : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై చర్చలో భాగంగా మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రజల్లో భరోసా కల్పించిందన్నారు. 93 కేంద్ర పథకాలను గత ప్రభుత్వం నిలిపివేయగా 74 పథకాలను ఎనిమిది నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ధరించారని ఆయన చెప్పారు. ఆంధ్రుల జీవనాడైన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని ఆయన తెలిపారు.



రాజధాని అమరావతి నిర్మాణంను తిరిగి పట్టాలెక్కించిన ఘతన చంద్రబాబు నాయుడుకే దక్కిందని ఆయనకు కృతజ్ఞతలు ఎమ్మెల్యే తెలిపారు. పేదల కోసం ఐదు రూపాయలకే భోజనం అందించే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించడం చంద్రబాబు నాయుడు ఘనతగా ఆయన చెప్పారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాకుండా పిఎం సూర్య ఘర్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని ఆయన తెలిపారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలోని 13,326 పంచాయితీల్లో ఒకేసారి సభలు నిర్వహించి రికార్డ్ సృష్టించారని ఆయన కొనియాడారు. 4,800 కోట్లతో గ్రామాల్లో సిసి రోడ్లు వేసిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. చెత్త పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్మోహన్ మిగిలారని ఆయన విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పన్ను ఎత్తివేసిందని ఆయన గుర్తు చేశారు. జలజీవన్ మిషన్ నిధులను గత ప్రభుత్వం పక్కదోవ పట్టించగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చొరవతో 22వేల కోట్ల రూపాయలు వినియోగంకు గడవు కేంద్రం పొడిగించిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందన్న భరోసా గవర్నర్ ప్రసంగం ప్రజలకు ఇచ్చిందని ఆయన చెప్పారు.

# గుడిమల్లం పరుశురామేశ్వర స్వామికి ఎమ్మెల్యే కుటుంబం పట్టు వస్త్రాలు సమర్పణ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పేడు మండలం గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామికి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. వారి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. సందర్భంగా దేవస్థానం అధికారులు. వేద పండితులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.



## శ్రీహరాశరేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం పరిధిలోని యోగి మల్లవరం గ్రామం నందు వెలసిన శ్రీ హరాశరేశ్వర స్వామి వారి ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి మేళ తాళాలతో, పూర్ణకుంభంతో అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి... వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి వేద పండితుల ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.




## శ్రీవారిని దర్శించుకున్న సినీనటి నిహారిక



**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి తోమాల సేవలో శ్రీవారిని దర్శించుకున్న సినీనటి నిహారిక. స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## అధికారులు సమన్వయంతో సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

### –జిల్లా కలెక్టర్ కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** మార్చి 1న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి జిల్లాకు రానున్న తరుణంలో అధికారులు సమన్వయంతో పనిచేసే విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో మార్చి 01న ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా హెలిప్యాడ్, ముఖ్యమంత్రిచే పెన్షన్ పంపిణీ, ప్రజా వేదిక కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలని, తాగునీటి ఏర్పాటు, బ్యారికేడింగ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను ప్రతిష్ఠాత్మకం గా భావించి అధికారులు తమకు కేటాయించిన విధులను నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. పెన్షన్ పంపిణీ లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని,మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని,హెలిప్యాడ్ ఏర్పాటుకు ఆర్ అండ్ బి అధికారులు పనులు ప్రారంభించాలని,మిగిలిన శాఖలకు కేటాయించిన విధులను సమర్థవంతంగా భాధ్యతా యుతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టాల్స్ ఏర్పాటు చేయాల్సిన శాఖలు అందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పనులను ప్రతిబింబించేలా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, డిఆర్ఓ కె. మోహన్ కుమార్, ఏ ఆర్ అడిషనల్ ఎస్ పి శివానంద కిశోర్, జెడ్పి సిఈఓ రవి కుమార్ నాయుడు, పిఆర్ ఎస్ఇ చంద్రశేఖర్ రెడ్డి, డ్వామా పిడి రవి కుమార్, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, ఆర్ అండ్ బి ఎస్ఇ సత్యనారాయణ, సిపిఓ సాంబశివా రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ, మధుసూదన్ రెడ్డి, డా.ప్రభాకర్, డిఈఓ వరలక్ష్మి, డిఎస్ఓ శంకరన్, డిటిసి నిరంజన్ రెడ్డి, డిపిఓ సుధాకర్ రావ్, డి ఎస్ పి సాయినాథ్, కలక్టరేట్ ఏ ఓ కులశేఖర్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## అసత్య కథనాలతో టీటీడీపై బురదజల్లడం మానుకోవాలి

### – అన్నప్రసాద కేంద్రంలో తోపులాట ప్రచారాన్ని ఖండించిన టీటీడీ అదనపు ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** అసత్య కథనాలతో టీటీడీపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో మంగళవారం మధ్యాహ్నం నిర్వహించిన సమావేశంలో మాతృశ్రీ తరిగొండ అన్నప్రసాద కేంద్రంలో తొక్కిసలాటలో ఓ బాలుడు మృతి చెందినట్లు ఓ టీవీ ఛానల్లో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. ఈ ఘటనపై సీసీ కెమెరా ఫుటేజ్‌ను ఆయన మీడియాకు చూపించి వాస్తవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలోని ఏ ప్రాంతంలోనైనా తొక్కిసలాటకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. బాలుడు మంజునాథ మృతి ఘటనపై సీసీ కెమెరాల ద్వారా అన్ని దృశ్యాలను పరిశీలించామని చెప్పారు. మంజునాథ అనే బాలుడు తన కుటుంబ సభ్యులతో కలిసి అన్నప్రసాద కేంద్రానికి వచ్చాడని, ఈ క్రమంలో భవనంలో ర్యాంప్ పై పరిగెత్తుతూ ఒక్కసారిగా కింద పడిపోయాడని చెప్పారు. వెంటనే అప్రమత్తమైన టీటీడీ విజిలెన్స్ సిబ్బంది బాలుడికి సీపీఆర్ చేసి టీటీడీ అంబులెన్స్ ద్వారా అశ్వినీ ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. చికిత్స అందించిన వైద్యులు బాలుడిని మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారన్నారు. బాలుడి ప్రాణం కాపాడేందుకు అన్ని విధాలా టీటీడీ ప్రయత్నించినప్పటికి బాలుడు చనిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాలుడికి తొమ్మిది సంవత్సరాల వయస్సు లోనే గుండెకు సంబంధించిన శాస్త్ర చికిత్స జరిగిం దని, బాలుడి తల్లిదండ్రులే తమ బిడ్డకు గుండె సంబం ధిత సమస్య ఉందని ఒప్పుకుని పోస్టుమార్టం కూడా వద్దని మృతదేహాన్ని తీసుకెళ్లామని చెప్పారు. అయినప్పటికీ ఓ టీవీ ఛానళ్లలో వాస్తవాలకు దూరంగా టీటీడీపై బురదజల్లే విధంగా తొక్కిసలాటలో బాలుడు మృతి చెందినట్లు కథనాలు రావడం బాధాకరమని, అసత్య కథనాలతో టీటీడీపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు.



## శ్రీ కాళహస్తీశ్వర స్వామికి దుర్గా మల్లేశ్వర స్వామి పట్టు వస్త్రాలు

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం విజయవాడ తరపున శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి బాపిరెడ్డికి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు. యాది పండితులో పాల్గొన్నారు.



## తిరుపతి అభివృద్ధికి మరిన్ని నిధులు కావాలని సిఎంను కోరిన ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి అభివృద్ధికి నిధులు దారాలంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. మంగళవారం మధ్యాహ్నం అసెంబ్లీ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలిసి నియోజకవర్గంలోని పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తిరుమల బాలాజీ నగర్‌లో పెండింగ్‌లో ఉన్న ఇళ్ళ ఫ్లాట్ నిర్మాణానికి టిటిడి నిధులు కేటాయించేలా చూడాలని సిఎం చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. ప్రియతమ నాయకులు, మెగాస్టార్ చిరంజీవి ఎమ్మెల్యేగా తిరుమల స్థానికులకు ఇచ్చిన హామీ పూర్తి స్థాయిలో నెరవేరేందుకు ఇదే సరైన సమయం అని ఆయన సిఎంకు వివరించారు. అలాగే తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి మిగిలి ఉన్న పనుల పూర్తితోపాటు గాలిగోపురం మఠం పరిధిలోని శ్రీ కోదండరామస్వామి గుడి జీర్ణోద్ధరణ పనులకు టిటిడి చేయూత అందించేలా చేయాలని ఆయన సిఎంను కోరారు. కాగా తిరుపతిలో బలిజ భవన్ నిర్మాణంకు నిధులు మంజూరు చేయడంతోపాటు బిసి భవన్ పూర్తి, బ్రాహ్మణ భవన్ కు స్థలం కేటాయించేలా అధికారులకు సూచించాలని ఆయన సిఎంను కోరారు. మరోవైపు నగరరూపం సంతరించుకున్న తిరుపతిలో 24గంటలు అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం మరిన్ని 11కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుమతించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.



## మార్చి 14న అమరావతిలో శ్రీనివాస కళ్యాణం

### – టిటిడి ఈఓ జె. శ్యామల రావు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో మార్చి 14న శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నామని టిటిడి ఈఓ జె. శ్యామల రావు తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓ వి. వీరబ్రహ్మంలతో కలిసి మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. సందర్భంగా ఈవో మాట్లాడుతూ, అమరావతి సమీపంలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీవేంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్ఠాత్మకంగా శ్రీనివాస కళ్యాణాన్ని చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు వారాలు గడువు ఉండడంతో టిటిడి అధికారులు క్షేత్రస్థాయిలో శాఖల వారీగా పనులు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన భద్రత, భక్తులకు క్యూలైన్లు, కళ్యాణం రోజున భక్తులు వీక్షించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అమరావతి పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు వీలుగా సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కళా బృందాలు, ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు, అన్నప్రసాదాలు పంపిణీ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, పలువురు డిప్యూటీ ఈఓలు, అధికారులు పాల్గొన్నారు.




## జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని సందర్శించిన శిక్షణ ప్రాజెక్ట్ ఆఫీసర్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బసవరాజా ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని సమగ్ర శిక్షణ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణ మంగళవారం సందర్శించారు. శిక్షణ కేంద్రంలో అంగన్వాడీ సిబ్బంది తయారు చేసిన లేడీస్ మేళ పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు ప్రాథమిక దశలో విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించడానికి ఈ శిక్షణా కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఇక్కడ నేర్చుకున్న విషయాలను అంగన్వాడీలలో అమలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్ రెడ్డి రెడ్డన్న శెట్టి కోర్స్ డైరెక్టర్లు బసవరాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర కొత్త ఇండ్లు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం సి డి పి ఓ రాజేశ్వరిసూపర్వైజర్లు ఆశ నజ్రిన్ కల్పన సుగుణ, పామీదబేగం, రిసోర్స్ పర్సన్స్ వెంకటరమణారెడ్డి, ప్రసాద్ బాబు, సర్వేస్ సి ఆర్ పి లు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## వైకాపా ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నం వాసుదేవ నాయుడు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన ఉన్నం వాసుదేవ నాయుడు మంగళవారం మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు,మని నాయుడు, అల్లయ్య, గంగాధరం, ధర్మయ్య, గిరిధర్, శ్రీ రాములు రెడ్డి, చిత్తత్తూరు సర్పంచ్ కృష్ణ మూర్తి, సాంబయ్య పాలెం సర్పంచ్ జగదీష్ రెడ్డి,విర భద్రయ్య,రఘు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వావిల్ చేనులో ఉచిత పశు వైద్య శిబిరం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని వావిలి చేను గ్రామంలో దొడ్ల డైరీ వారిచే ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పాడి రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కృత్రిమ గర్భధారణకు అవసరమయ్యే మందులను గురించి రైతులకు వివరించారు. పాడి ఆవులకు శక్తినిచ్చే దానాను అందజేశారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ రమణారావు, ప్లాంట్ మేనేజర్ దేవేందర్ రెడ్డి, ఏరియా మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ సెంటర్ సుదర్శన



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరులోని జ్ఞాన జ్యోతి ట్రైనింగ్‌ను సందర్శించిన జిల్లా అదనపు పథక సంచాలకులు వెంకటరమణ మండలంలో జ్ఞానజ్యోతి అంగన్వాడీలకు జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ 6రోజులు విజయవంతంగా ముగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ అదనపు పథక సంచాలకులు వెంకటరమణ శిక్షణ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ ను ఉద్దేశించి మాట్లాడుతూ..... విద్య అనేది మెరుగైన జీవనోపాధికి వేదిక అందిస్తుంది. కాబట్టి మీరు నేర్చుకున్న అంశాలను చిన్నారులకు బోధనపై దృష్టి చారించడానికి ఆటపాటలు, బొమ్మలతో వారిలో విజ్ఞాన జ్యోతులు వెలిగించేందుకు కార్యచరణ చేపట్టాలని ,ప్రైవేట్ పాఠశాలలో నర్సరీ విద్యకు దీటుగా అంగన్వాడీలలో చిన్నారులకు విద్యపై ఆసక్తి కలిగేలా పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులులీలారాణి,బాలసుందరం, గవర్నమెంట్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సంషీర్,రిసోర్స్ పర్సన్ లో నాగరాజు, తిలక్ చందు సిఆర్ ఎంటిలు అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ గ్రామ సమీపంలోఅరుణగిరి క్షేత్రంలో వెలసివున్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లేశ్వర స్వామి ఆలయం విద్యుత్ కాంతులతో ప్రకాశిస్తూ భక్తులను ఆకర్షిస్తోంది. అదేవిధంగా కమ్మ కండ్రిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి ఆలయం, చవట గుంటలో వెలసి ఉన్న ఆవుదేవరనందీశ్వరాలయం, ముఠాలంలోని మరకతవల్లి సమేత స్వయంభు సిద్దేశ్వర ఆలయం, తిరుమలయ్య పల్లి లోని బండెమ్మ కొమరేడ్డయ్య సమేత ఆవు దేవరనందీశ్వరాలయం, విద్యుత్ కాంతులతో ముస్తాబయ్యాయి. భక్తులకు శివపార్వతుల దర్శనం నిమిత్తం ఇబ్బందులు లేకుండా ఆలయ కార్యనిర్వాహకులు పటిష్ట ఏర్పాట్లను చేపట్టారు.

## మల్లు పల్లిలో అగ్నిప్రమాదం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మల్లు పల్లి షుగర్ ఫ్యాక్టరీ రోడ్ లో గల నీలగిరి తోట మామిడి తోట కంచ కు అగ్ని ప్రమాదానికి గురి అవుతున్నదని వార్త రాగానే ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి మంటలను ఆర్పేశారు ఈ అగ్ని ప్రమాదం వల్ల సుమారు 2000 రూపాయల వరకు నష్టం ఉండవచ్చు అన్నారు. ఈ అగ్ని ప్రమాదము నందు మంటలనుఅదుపు చేయడంలో పాల్గొన్న ఫైర్ సిబ్బంది ఈ.సుబ్రహ్మణ్యం, పి. ప్రసాద్, కే. సురేష్ బాబు, కే. మోహన్ బాబులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలను అరికడదాం.. బాల్యాన్ని కాపాడుదాం

## – ప్రగతి సంస్థ డైరెక్టర్ కె. వి రమణ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో ప్రగతి సంస్థ బాల్యవివాహాల పైన అవగాహన సదస్సుని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ సమా జంలో బాల బాలికల పైన ప్రభావం చూపుతున్నటు వంటి బాల్య వివా హాల పైన రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు ద్వారా తల్లిదండ్రులకు, సమాజంలో అందరికీ అవగాహన ఉంది. కానీ బాల్య వివాహాలకు సంబంధించిన చట్టాలు. శిక్షలు సక్రమమైన రీతిలో అమలుపర్చక పోవడం వల్ల ఇంకా బాల్యా వివాహాలు వల్ల భవిష్యత్తును కోల్పోతున్న ఎందరో బాల బాలి కలు మనోవేదనను మనం చూడాల్సి వస్తుంది అన్నారు. రాబోయే శివ రాత్రికి శ్రీకాళహస్తిలో దేవుడి పెళ్లిని పురస్కరించుకుని చాలామంది పిల్లలకు పెళ్లిళ్లు చేస్తే శివపార్వతుల్లాగా వర్ధిల్లుతారని మూఢనమ్మ కాలతో పసిపిల్లలకు పెళ్లిళ్లు చేసి వారి భవిష్యత్తుకి ఇనుప సంకెళ్లు వేసే అవకాశం ఉంది అన్నారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాల్సిన ఆడపిల్లల భవిష్యత్తు బాల్య వివాహాల ముసుగులో వారి జీవితాన్ని చీకటి కోణం లోకి నెట్టివేయబడుతుంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాల బాలికల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవడానికి కావలసినటువంటి సూచనలు ఆయన వ్యక్తిగత అనుభవాలను. ఎన్నో ప్రత్యక్ష ఉదాహరణలతో వారి భవిష్యత్తును తీరి ఏదిద్దుకునే విధంగా వివరణ ఇచ్చారు. పిల్లలందరూ చురుగ్గా వ్యవహరించి వారు చుట్టు పక్కలు ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినట్లయితే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేసి సమాచారం అందించామన్నారు. విద్యార్థులు, స్కూల్ టీచర్స్, అంగన్వాడి వర్కర్స్, సీఎంపీవోలు, స్వచ్ఛంద సంస్థలు. సమాజం పట్ల బాధ్యత కలిగి ఉన్న ప్రతి ఒక్క పౌరులు బాల్య వివాహాలను అరికట్ట డంలో ముందడుగు వేసి భారతదేశాన్ని బాల్య వివాహ రహిత భారత దేశంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు జరిపించ డానికి పాల్పడిన వ్యక్తులు వారికి సహకరించిన వారికి కఠినమైన శిక్షలు తప్పవని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ భువనేశ్వరి, స్కూల్ హెడ్మాస్టర్ జయసుధ, ఉపాధ్యాయ బృందం, ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ రాజారెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజుష, మండల కోఆర్డి నేటర్స్ ప్రభాకర్, జయలక్ష్మి ,శిరీష, సుభాష్ చంద్రబోస్, సిబ్బంది రామచంద్రయ్య, మధు కుమార్, మల్లికార్జున, లత పాల్గొన్నారు.

## లార్వా మూలాలను నిర్మూలిస్తే జ్వరాలను కట్టడి చేసినట్లే



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** ప్రజలకు పలు రకాల జ్వరాలు బారిన పడకుండా నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలోని గృహాల్లో లార్వా సర్వే చేపట్టి లార్వా మూలాలను నియంత్రించగలిగితే జ్వరాల కట్టడికి అవకాశం ఉంటుందని మెడికల్ ఆఫీసర్ చైతన్య సూచించారు.మంగళవారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి సెక్టార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ,ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య సమస్య పరిష్కరిస్తూ,సురక్షితమైన మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. జ్వరాల సోకిన గ్రామాలైన నేలపట్టు, మైలాంగ, నెలబల్లి, కట్టువపల్లి, అక్కరపాక, కొత్తపల్లి వడ్డి కండ్రిగ, తదితర గ్రామాల్లో లార్వా సర్వే తో పాటు, ఫీవర్ సర్వే నిర్వహించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గృహంలో లార్వా మూలాలను నియంత్రించగలిగితే, ప్రజలు జ్వరాలు బారిన పడకుండా ఉంటారని చెప్పారు. అదేవిధంగా దోమ రూపాంతర దశలను గురించి మలేరియా సబ్ యూనిట్ అధికారి రమేష్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రమేష్ బాబు, సిహెచ్ఓ సంపూర్ణమ్మ,పి హెచ్ ఎన్ శ్రీదేవి,ఎం ఎల్ హెచ్ పి లు,ఏఎన్ఎంలు హాజరయ్యారు.

## మహాశివరాత్రికి ఆలయాల ముస్తాబు అవుతున్న



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలంలో ఉన్న అన్నపూర్ణ సమేత సదాశివ స్వామి ఆలయం, జిల్లా విద్యా శిక్షణ సమస్త ఉమామహేశ్వర ఆలయం, ఉమా తంగమేశ్వరాలయం, నగరం చెరువు వద్ద వెలిసిన శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయం కొటార్ వేదు గ్రామం లో వెలసిన అగస్త్యేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో ముస్తాబయింది, ఆలయాల్లో విద్యుత్ దీపాలు కని ఏర్పాటు చేశారు. భక్తుల కోసం ఉచిత ఆటోలు బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆలే కమిటీ సభ్యులు తెలిపారు.

## విద్యతోనే దేశ అభివృద్ధి....



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎస్సై రామాంజనేయులు అన్నారు. మంగళవారం రామచంద్రపురం మండలంలోని వెంకట్రామాపురం లోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు క్రీడలు లలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రారెడ్డి, గోపీనాథ్, ఎం. సుమలత తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ విద్యార్థికి రాష్ట్రస్థాయి బహుమతి...



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** అబాకస్ విద్యలో మేటి కింగ్ అనిపించుకున్న ఆర్కే అబాకస్ విద్యార్థి రిషికేష్‌కు రాష్ట్రస్థాయి బహుమతి ప్రదానం చేసినట్లు సంస్థ డైరెక్టర్ ఆర్కే విమల తెలిపారు. అదిత్య లెర్నటెక్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన స్టేట్ లెవెల్ అబాకస్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి రావడం పట్ల రిషికేష్ తల్లిదండ్రులు ఆనందం గా ఉందని, చైర్మన్ డాక్టర్ ఆర్కే రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొందడం వలన ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీసీ జనరల్ సెక్రెటరీ అనగాని రెడ్డప్ప, భారతీయ జనతా పార్టీ దక్షిణ మండల జనరల్ సెక్రెటరీ రామిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కెటి రోడ్డు బ్రాంచ్ కార్తిక్, ఈశ్వర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వీఆర్ఓ మృతి



**పెనుమూరు, పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలో తీవ్ర గుండెపోటుతో వీఆర్వో మృతి. స్థానికులు కుటుంబీకుల కథనం మేరకు వివరంగా ఉన్నాయి. పులికల్లు పంచాయతీకి చెందిన నరసయ్య కుమారుడు ధరణి కృష్ణ 2013లో వీఆర్వో బాధ్యతలను చేపట్టాడు. ఈ క్రమంలో మొదటిసారిగా గంగాధర్ నెల్లూరు తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తూ, అక్కడినుండి వెదురుకుప్పం మండలం పనిచేస్తూ బదిలీపై అక్కడనుండి పూతలపట్టు మండలంలో విధులు నిర్వహిస్తూ ఉండగా ఈ క్రమంలో మంగళవారం అనారోగ్యానికి నిగురయ్యారు ఈ క్రమంలో తీవ్ర గుండెపోటు రావడంతో ధరణికృష్ణ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో స్థానికులు ధరణి కృష్ణ మృతి చెందాలని నిర్ధారించారు. దీంతో పులికల్లు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఇటుకుల ట్రాక్టర్ బోల్తా.. కూలీలకు తీవ్ర గాయాలు



**పెనుమూరు మేజర్‌న్యూస్:** ఇటుకుల ట్రాక్టర్ బోల్తా పడి కూలీలకు సంఘటన పెనుమూరు మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథల మేరకు వివరంగా ఉన్నాయి. గంగాధర్ నెల్లూరు మండలం బంధర్లపల్లి గ్రామం నుండి ఇటుకుల లోడ్ ను తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలోని పులికల్లు గ్రామ సమీపంలో మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడడంతో ఈ ప్రమాదంలో ఇటుకుల పై కూర్చో ఉన్న కూలీలు తీవ్ర గాయాలకు పాలయ్యారు. స్థానికులు గాయాల పాలైన జతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే గాయాల పాలైన కూలీలు ఇతర రాష్ట్రానికి చెందిన వారిని చెప్పున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఈ మేరకు పెనుమూరు పోలీసులు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## తొక్కిసలాటలో గాయపడిన బాలుని మృతి



**తిరుమల, మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన మల్లేశ్-నాగరత్నమ్మ దంపతుల కుమారుడు మంజునాథ్, కుటుంబసభ్యులు 12 మంది తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించేందుకు గత శుక్రవారం రాత్రి తిరుపతికి వచ్చారు. ఆపై తిరుమలలోని ఉచిత దర్శనానికి వెళ్లి శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అదే రోజు సాయంత్రం తిరుమలలో ఉన్న తరిగొండ వెంగమాంబ అన్నదాన ప్రసాద భవనంలో నాలుగవ హాల్లో భోజనం చేయడానికి వెళ్లారు. ఆ సమయంలో వరుసలో వేచిచూడగా గేటు తెరుచుకున్న వెంటనే గుంపులో పరిగెత్తుకుంటూ వెళ్లి మంజునాథ్ కిందపడ్డాడు. దీంతో ఆయన అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే ఆయనను తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆయనను తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స ఫలించకపోవడంతో మంజునాథ్ ఈరోజు మృతి చెందాడు. ఈ ఘటనపై తిరుమల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ అప్పారావుకి మేమురాండం అందజేత.పరీక్ష ఫీజు పేరుతో దోపిడీకి హద్దే లేకుండా పోతుంది. తరగతులను నిర్వహించ కుండా విద్యార్థులకు పూర్తిగా చదువుకు దూరం చేస్తున్నారు, కేవలం పరీక్ష సమయంలోనే వాళ్ళ వద్ద నుండి అనేక రకాల ఫీజులు వసూలు చేసి హాల్ టికెట్స్‌ను మంజూరు చేస్తున్నారు. నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పి ఇవాళ విద్యార్థులకి ముప్పించి అడ్మిషన్స్ నిర్వహించుకుంటున్నారు, తీరా అడ్మిషన్ జరిగిన తర్వాత అక్కడ సరైన ఉపాధ్యా యులు లేకపోవడం, దీనివలన విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అదేవిధంగా వస్తున్న అవినీతి ఆరోపణల పై సమగ్ర విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘా లుగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్, జిల్లా కార్యాదర్శి హెచ్.లోకేష్, నాయకులు కె.సాయి, బి. కౌశిక్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎం. ముని. వ్యవస్థాపకులు కె. యుగంధర్.పాల్గొన్నారు.

## మిమ్మల్ని వేధిస్తున్నారా? అయితే వెంటనే మా దృష్టికి తీసుకురండి: సీఐ



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలికల హై స్కూల్ నందు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో స్థానిక బాలికలను ఎవరైనా వీధులలో ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని పుంగనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమ్మాయిల రక్షణ పట్ల ఎంతో కఠినంగా వ్యవహరిస్తుందని ఎంత చిన్న సమస్య అయినా వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఎవరు కూడా భయపడ కుండా నిర్భయంగా ముందుగా తల్లిదండ్రులకు తర్వాత పాఠశాలలోని టీచర్లకు ఎదుర్కొంటున్న సమస్యలు తెలపాలని సూచించారు. ఎన్‌హెచ్ఆర్‌సి సిఎఫ్ చైర్మన్ మాదేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నతమైన విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థాయిలో ఉండి తమ తల్లిదండ్రుల కలల ను నిజం చేయాలని సూచించారు. చదువుకోవాల్సిన వయసులో పనులు చేయకుండా, బాల్య వివాహాలు చేసుకోకుండా ప్రతి ఒక్కరు తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో నేషనల్ జనరల్ సెక్రెటరీ మధుమోహన్‌రావు, నేషనల్ జాయింట్ సెక్రెటరీ ఉదయ్ కుమార్, నేషనల్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, డిస్ట్రిక్ ఉమెన్ వింగ్ సెక్రటరీ సల్మా, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు అన్సర్ బాషా, పుంగనూరు మీడియా ఆఫీసర్ జబీబుల్లా, పలమనేర్ మీడియా ఆఫీసర్ అనిల్ కుమార్ బాలికల ఉన్నత పాఠశాల తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అంగనవాడీ శిక్షణ తరగతులు



**పాకాల, మేజర్‌న్యూస్:** పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గత 6 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలకు ఇస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివశంకరయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో మీరు నేర్చుకున్న విషయాలను పిల్లలకు అందచేయాలని పేర్కొన్నారు.అంగన్వాడీకి వచ్చే పిల్లలను మీరు తమ బిడ్డలు వలే చూసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయచంద్ర, రిసోర్స్ పర్సన్స్ రమేష్,శివ ప్రసాద్,అన్సర్ బాష, అంగన్వాడీ సూపర్ వైజర్స్ క్రిష్ణ వేణి, కిరణ్మయి, ఉపాధ్యాయులు శ్రీధర్, సి.ఆర్.పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడులు




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక ఎస్సై రాజ్ కుమార్, ఏఎస్ఐ మునికృష్ణ, జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు కార్వేటి నగరం మండలం కొర్వేడు హరిజన వాడ పరిధిలో వున్న గుట్ట సమీపంలో నాటు సారాయి కస్తున్నారని సమాచారం మేరకు రైడ్ చేసి కొర్వేడు హరిజనవాడ గ్రామస్తుడు శ్రీరాములు చెందిన సుమారు 100 లీటర్ల ఊటను, సారాయి తయారు చేయు పరికరాలను ధ్వంసం చేసి సుమారు 20 లీటర్ల సారాయి సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది. ఎల్ ఆర్ పేట పంచాయతీ కన్నికా పురం గ్రామ పరిధిలో వున్న గుట్ట సమీపంలో సారాయి రైడ్ చేసి గోపి శెట్టి పల్లి హరిజనవాడ గ్రామస్తుడు గోవిందరాజులు చెందిన సుమారు 300 లీటర్ల ఊటను మరియు సారాయి తయారు చేయు పరికరాలను ధ్వంసం చేసి సుమారు 5 లీటర్ల సారాయిని సీజ్ చేసి కేసు నమోదు చేశాము ఎవరైనా నాటు సారాయి తయారుచేసిన లేక అమ్ముడానికి ప్రయత్నం చేసిన చట్టపరంగా చర్యలు తీసుకొనబడును. ఈ దాడుల్లో సిబ్బంది రాజశేఖర్, యుగంధర్, ఢిల్లీ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల ఐఎన్టీయుసి పోరాట ఫలితం.. ఈఎస్ఐ వంద పడకల ఆసుపత్రి

**-రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**-ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు లేబూరు రత్నకుమార్**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** 50 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి 25 ఏళ్ల పాటు చేసిన పోరాట ఫలితమే..నేడు వంద పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందడానికి కారణమని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐ ఎన్ టి యు సి) జిల్లా అధ్యక్షుడు లేబూరు రత్నకుమార్ తెలిపారు. ఈఎస్ఐ ఆసుపత్రిని అభివృద్ధి పథంలో ముందుండి నడిపిస్తున్న డాక్టర్ శ్యామ్ ను మంగళవారం ఆసుపత్రి వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రత్న కుమార్ కార్మిక సంఘం నాయకులతో కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..1998 మార్చి 18న ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జీవో ఇచ్చిందని,1999 జూలై మాసంలో 50 పడకల ఆసుపత్రిని ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రారంభించారని అన్నారు.కాలక్రమంలో ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో లక్షలాదిమంది కార్మికులు,వారి కుటుంబ సభ్యులకు 50 పడకల ఆసుపత్రి సరిపోవడం లేదు.50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని 25 ఏళ్లుగా అవిశ్రాంతంగా పోరాడుతున్నామని అన్నారు. 2011 కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న ఆనం రామనారాయణ రెడ్డి జ్యరవతో ఆసుపత్రి అభివృద్ధి కోసం వందకోట్లను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు.2004 నుండి నేటి వరకు పరిపాలించిన అన్ని ప్రభుత్వాలలోనే కార్మిక శాఖ మంత్రులను అందర్నీ కలిసి వంద పడకల అభివృద్ధి విషయంపై చర్చించడం జరిగిందని ఆయన వివరించారు. ప్రస్తుత ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈఎస్ఐ హాస్పిటల్ ను 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని జీవో విడుదల చేయడం శుభ పరిణామం అన్నారు. దీనివల్ల లక్షలాది కార్మిక కుటుంబాలు లబ్ధి పొందుతారని ఆనందం వ్యక్తం చేశారు. లక్షలాది కార్మిక కుటుంబాల తరఫున ఐఎన్టియుసి సంఘం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఐఎన్టీయుసీ జనరల్ సెక్రెటరీ మురళీధర్, ఉపాధ్యక్షుడు షఫీ ఉల్లా, కోశాధికారి శ్రీనివాసులు, మహిళా నాయకురాలు అనూష,వీజీ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై పరమశివుని తిరువీధి ఉత్సవం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటుపల్లిలో శ్రీ సర్వమంగళ సమేత పల్లికొండేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ పల్లి కొండేశ్వర స్వామి అశ్వ వాహనం పై ఊరేగుతూ భక్తులను సమ్మోహన పరిచారు. ఎనిమిదవ రోజైన మంగళవారం ఉదయం 5 గంటలకు యాగశాల పూజ, 10 గంటలకు శ్రీ పార్వతీ, పరమేశ్వరుల ఉత్సవ మూర్తులకు అభిషేకం, సాయంత్రం 4 గంటలకు యాగశాల పూజ, పూర్ణాహుతి క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా జరిపారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వయంభు వెల సిన శ్రీ వాల్మీకేశ్వర స్వామికి, శ్రీ మరగదాంబిగా అమ్మవారికి, శ్రీ దాం పత్య దక్షిణామూర్తికి, శ్రీ పల్లి కొండేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక ప్రత్యేక అభిషేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం 7 గంటలకు అశ్వ వాహనంపై శ్రీ పరమేశ్వరుని, పల్లకి వాహనంలో శ్రీ పార్వతీ దేవిని అధిష్ఠించి వివిధ రకాల పుష్పాలు, స్వర్ణ ఖచిత ఆభరణాలతో అందంగా అలంకరించి విశేష పూజలు చేసి, పలు రకాల హారతులు సమర్పించారు. రాత్రి 8 గంటలకు వేదమంత్రోత్స రణలు, మంగళ వాయిద్యాలు, కోలాట భజనలు, భాణాసంచా శబ్దాల నడుమ అశ్వ వాహన సేవలో స్వామి, అమ్మవారు భక్తులను కటాక్షించారు. ఈ ఊరే గింపులో స్వామి, అమ్మవారికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు.అశ్వ వాహన సేవ ఉభయదారుగా ఊత్తుక్కోట్టై కు చెందిన ఎం.ఆర్ తమిళరసి, టి.ఆర్.మోహన్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.గ్రామోత్సవంలో కోలాట భజనలు, ఆలయ మండపంలో చిన్నారుల భరతనాట్యం ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంటుంది.ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మిరుమిట్లు గొలిపే విద్యుద్దీపాలంకరణలు, దేవతామూర్తుల విద్యుత్ కటౌట్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

## గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు

**- మాజీ ఎమ్మెల్సీ, గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం ఈ 8 నెలల్లో కూటమి ప్రభుత్వం ఏ చేసింది, భవిష్యత్ లో చేయబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి దశ, దిశను ఇవ్వడం జరిగింది. గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యులు వ్యవహరించిన తీరు దుర్మార్గంగా ఉంది. శాసనసభ సభ్యులు హుందాగా ప్రవర్తించి ఆదర్శంగా నిలవాలి. కానీ అందుకు విరుద్ధంగా నేటి సభలో వైసీపీ నేతలు వ్యవహరించారు. వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరును ఖండిస్తున్నాం. 5 కోట్ల ప్రజల మనోభీష్టాలను ప్రతిబింబించే దేవాలయం లాంటి చట్ట సభలో జగన్ రెడ్డి మరోసారి తన అరాచకత్వం చూపారు. వైసీపీ హయాంలో సహజవనరుల దోపిడీ, ఎక్సైజ్, ఇసుకలో లోపభూయిష్ట విధానాలతో పెద్ద ఎత్తున అక్ర మాలకు పాల్పడ్డారని గవర్నర్ కూడా నిర్ధారించడం జరిగింది. జగన్ కు కావాల్సింది హోదా తప్ప ప్రజా సమస్యలు కాదు. అందుకే అసెం బ్లీకి రాకుండా వితండవాదం చేస్తున్నారు. శాసనసభా సభ్యత్వం పోతుందనే భయంతో నేడు జగన్ శాసనసభకు హాజరవుతున్నారు. ప్రజలివ్వని హోదాను కోరుకోవడం ఆయన నియంత ధోరణిని స్పష్టం చేస్తున్నది.

## ధ్వజరోహణతో ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని తేనే పల్లె పంచాయతీ బిజీ మిట్టూరులో వెలసి ఉన్న బాట గంగమ్మ ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా సోమవారం ధ్వజ రోహణంతో ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు ఈ ఉత్సవాలు మంగళవారం ఉదయం వరకు నిర్వహిస్తారని దీంతోపాటు వీధి నాటకాలు. కోలాటాలు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని కార్యనిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా శివరాత్రి బ్రమ్మోత్సవాలు ప్రారంభం



**సూళ్ళూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో రైల్వే స్టేషన్ సమీపంలో వెలసి ఉన్న శ్రీ గంగాపార్వతి సామెత త్రినేత్ర సంభూతుడైన శ్రీ నాగేశ్వర స్వామి ఆలయం లో మహ శివరాత్రి బ్రమ్మోత్సవాలు సోమవారం నుండి అంగరంగ వైభ వంగా ప్రారంభించారు, ఈ వేడుకల్లో భాగంగా ముందుగా ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ ముప్పాళ్ల శ్రీహరి రెడ్డి దంపతులు కమిటీ సభ్యులు అంతా కలిసి కాలంగి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ ఆలయం వద్ద నుండి పుట్టమన్ను తీసుకొని అమ్మణ్ణి అనుజ్ఞ పొందిన అనంతరం ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ ఆవరణలో శివపార్వతులను కొలువుతీర్చి, కలశ స్థాపన చేసి పూజలు చేసి అఖండ జ్యోతిని వెలిగించారు. ముప్పాళ్ల శ్రీహరిరెడ్డి దంపతులు చేతుల వేదపండితులు గణపతి పూజ,రక్షాబంధన ,హోమాలు వేసి పూజలు చేశారు. అనంతరం ఆలయం ఎదుట ధ్వజస్తంభం వద్ద ధ్వజా రోహణ పూజలు జరిపించారు. ఈ పూజల్లో పట్టాన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ,ఉత్సవ కమిటీ సభ్యులు, తాడిపర్తి ఆదినా రాయణ రెడ్డి, చెన్నం శ్రీనివాసులు, పట్టుపల్లి రాజశేఖర్, నలజాల రాము, మామంటూరు శాంతి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యత



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ లోపం లేకుండా చూడాలని మండల పంచాయతీరాజ్ విస్తరణ అధి కారి పురుషోత్తం అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో విస్తరణ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ ఎస్ డబ్ల్యు నిర్వహణ, షెడ్లు యందు మౌలిక సదుపాయాలు కల్పన, వర్మీ కంపోస్టు తయారీ, ప్రతిరోజు తత సేకరణ కార్యక్రమాల గురించి వివరించారు.

# జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు సమర్పణ

**(మొదటిపేజీ తరువాయి)**

పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డికి అందజేశారు. పట్టువస్త్రాలతో పాటు సారెను తీసుకు రాగా ఆలయ అధికారులు, సేవా కమిటీ సభ్యులు, దేవస్థానం అర్చకులు వారికి స్వాగతం పలికి ఊరేగింపుగా ఆలయానికి తీసుకు వచ్చారు.

పట్టు వస్త్రాలకు పూజలు నిర్వహించి అర్చక స్వాములకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ బానుప్రకాష్ రెడ్డి, ఏఈఓ కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు, సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.











# గజ వాహనంపై పద్మావతి అమ్మవారి కటాక్షం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా మంగళవారం రాత్రి 7 గంటలకు పద్మావతి అమ్మవారు గజవాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. అలమేలు మంగ వాహనసేవల్లో గజవాహన సేవకు ప్రత్యేకత ఉంది. గజం ఐశ్వర్య సూచకం. అందుకే ఆగజాంతగం ఐశ్వర్యం అని ఆర్యోక్తి. పాల సముద్రంలో ప్రభవించిన సిరులతల్లిని గజరాజులు భక్తితో అభిషేకించాయని వేదాంతదేశికులు శ్రీస్తుతి చేశారు. వాహన సేవల్లో ఆలయ ఏఈఓ దేవరాజులు, విజీవో సదాలక్ష్మి, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# నేడు మహాశివరాత్రి

**వాయులింగేశ్వరుని ఉత్సవాలకు సర్వం సిద్ధం**
**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తి బుధవారం మహాశివరాత్రికి ముస్తాబయింది. శివాలయం, ఆలయ పరిసర ప్రాంతాలను సర్వాంగా సుందరంగా సిద్ధం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు వాయులింగేశ్వరుని దర్శించుకునేందుకు తరలి రానున్న సందర్భంగా అందుకు తగ్గ ఏర్పాట్లను ఆలయ అధికారులు చేపట్టారు. మహాశివ రాత్రికి సంబంధించిన ఏర్పాట్లుపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆర్డిఓ బానుప్రకాష్ రెడ్డి, ఈఓ



బాపిరెడ్డి, డిఎస్పీ నరసింహ మూర్తిలు అధికారులు, సిబ్బందితో సమీక్షించారు, భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.



# అశ్వవాహనంపై కల్కి అలంకారంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లోమంగళవారం రాత్రి 7 గంటలకు కల్కి అలంకారంలోఅశ్వవాహనంపై స్వామి విహరించి భక్తులనుఅనుగ్రహించారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామిఅశ్వవాహనంపై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# బిసి మేధావుల సదస్సును జయప్రదం చేయండి

**-బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** మార్చి 12,13 తేదీలలో దేశ రాజధాని ఢిల్లీలోని ఆంధ్ర భవన్ అంబేద్కర్ ఆడిటోరియం నందు ఓబిసిల డిమాండ్ల సాధనకై దక్షిణ భారతదేశ ఓబిసి సంక్షేమ సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే మేధావుల సదస్సును జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు జిల్లా బీసీలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో చలో ఢిల్లీ.. ఓబీసీల డిమాండ్ల సాధనకై మేధావుల సదస్సు కార్యక్రమానికి చెందిన గోడ పత్రికను సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా 70 కోట్ల వరకు బీసీ జనాభా ఉందన్నారు. దేశ న్యాయవ్యవస్థలో ఎస్సీ ఎస్టీలకు కలిగి ఉన్న కుల దూషణ చట్టాలు తమ బీసీ కులాల ప్రజలకు కల్పించే రూపకల్పన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీ బిల్లు అలాగే బిసి జన గణన కావాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ లను కోరారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు షణ్ముగం, సుగుణ, మంగిరి రెడ్డప్ప, గుండ్లూరు శ్రీనివాసులు,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ దేవత బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిమాన్వితుడు చౌడేపల్లి మృత్యుంజయశ్వర స్వామి

**- నేడు దేవదేవుడి మహాశివరాత్రి ఉత్సవాలు**





**చౌడేపల్లి రూరల్ మేజర్న్యూస్:** కోరిన కోరికలు తీర్చే మహా మహిమాన్వితుడు చౌడేపల్లి లో శ్రీ అభీష్టద మృత్యుంజయశ్వర స్వామి వెలిశాడు ఎక్కడా లేనివిధంగా పుంగనూరు జమీందారు ఇమ్మడి చక్కరాయిలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించుకున్నారు నిత్య పూజలు నైవేద్యాలతో స్వామి వారు దేదీప్యమానంగా వెలుగొందుతున్నారు.

**ఆలయ చరిత్ర....:** శాలివాహన శకం 1675 లో అనగా క్రీస్తుశకం 1753వ సంవత్సరంలో ఇమ్మడి చిక్కరాయల ఏలుబడినందు ఈ ప్రాంతము ఉండేది అప్పట్లో ఆవులపల్లి దుర్గాలు జమీందారులకు విడిది స్థలం చక్కరలు తన పరివారంతో ఆవులపల్లికి విడిది కోసం వెళ్ళాడు అక్కడ నిద్రిస్తున్న గా పరమశివుడు కలలో ప్రత్యక్షమై దుర్గాల సమీపంలోని కోనేరులో తమ విగ్రహాలు ఉన్నాయని వాటిని ప్రతిష్టించి ఆలయం నిర్మించాలని తెలిపారు వెంటనే రాయలు కోనేరు వద్దకు వెళ్లి చూడగా శివపార్వతులు వినాయకుని విగ్రహాలు లభ్యమయ్యాయి తన సొంత నివాసం ఆలయాన్ని నిర్మించాలని పుంగనూరు కు రాయలు తిరుగుముఖం పట్టారు వెలుతు పొద్దు పోవడంతో చెట్లు పొదలతో నిండి ఉన్న ఓ ప్రాంతంలో రాత్రి బస చేశారు ఆహ్లాదకరంగా ఉన్న ఈ ప్రదేశం నచ్చిందని ఇక్కడే ఆలయాన్ని నిర్మించాలని రాయలకు శివుడు మరల కలలో చెప్పాడు పరమశివుని ఆదేశాల మేరకు చెక్కరాయలు విగ్రహాలను ఇక్కడే ఉంచి ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు మధ్యలో రాయలకు జబ్బు చేసి ఆలయ నిర్మాణం ఆగిపోయే పరిస్థితికి వచ్చింది. దీంతో ఆయన ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తనను బ్రతికించాలని శివున్ని వేడుకోగా ఆయనకు జబ్బు నయమైంది తాను జీవించాలని కోరిన వెంటనే వరం ఇచ్చాడు కాబట్టి శివుని శ్రీ అభీష్టత మృత్యుంజయశ్వర స్వామిగా పేరుపచ్చి ఆలయ నిర్మాణం పూర్తి చేశాడు ఆలయం ముందు 60 అడుగుల ఏకశిల ను ధ్వజస్తంభంగా ఏర్పాటు చేయాలని తలచిన రాయలు ఆశలు పై నీళ్లు చల్లినట్లు అయ్యింది ఇంతకీ ధ్వజస్తంభం నిలబడకపోవడంతో నిరాశ చెందిన ఆయన పుంగనూరుకు వెళుతుండగా మార్గమధ్యంలో ఓ బ్రాహ్మణుడు ఎదురుపడి జమీందారుని నిరాశ గుర్తించి వేణుగిరికి చూడమన్నారు ఆయన చూసేసరికి ధ్వజస్తంభం నిలబడుతుంది మరలా బ్రాహ్మణున్ని చూసేసరికి మాయమయ్యాడు దేవుడు ఎదురుపడ్డాడని అక్కడ ఓ మండపాన్ని నిర్మించి పుష్కరిని ఏర్పాటు చేశారు ప్రస్తుతం ఆ ప్రాంతాన్ని దూర బావిగా పిలుస్తున్నారు ఆలయ నిర్మాణం పూర్తయ్యాక వందలాది ఎకరాలను విరాళంగా అందించారు ఎవరికైనా అనారోగ్యం తో పాటు తీరని కోరికలుంటే ఆలయంలో 42 రోజులపాటు అఖండ దీపారాధన పూజ జరిపితే పరమశివుడు వారి బాధలను తొలగిస్తాడని భక్తుల నమ్మకం ప్రముఖ గాయకుడు స్వర్గీయ వెంకటేశ్వరరావు కు జబ్బు చేసినప్పుడు మృత్యుంజయశ్వర స్వామిని దర్శించుకుని వెళ్లి వందకు పైగా పాటలు పాడారు అంతేకాకుండా పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు స్వామివారిని దర్శించి విశేష పూజారి కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

**మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో పలు ఏర్పాట్లు చేస్తున్నారు ఎండోమెంట్ అధికారులు అర్చకుల ఆధ్వర్యంలో ఆలయంలో వివిధ పరకాల పుష్పాలతో అలంకరించారు మహాశివరాత్రి రాత్రి మూడు జాముల పూజలు స్వామి వారికి అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు తెలిపారు మహిమాన్విత శ్రీ అభీష్టత మృత్యుంజయ స్వామిని దర్శించుకుని సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరుతున్నారు.

# బోయకొండ గంగమ్మ సేవలో ప్రముఖులు

**చౌడేపల్లిరూరల్ మేజర్న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను పలువురు ప్రముఖులు దర్శించారు మాజీ మంత్రి పలమనేరు ఎమ్మెల్యే నూతన కాలువ అమర్నాథరెడ్డి సతీమణి రేణుక రెడ్డి అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి తల్లి ప్రేమ లతలు దర్శించుకున్నారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి బోయకొండ ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారిద్దరని ఆలయ మర్యాదలతో ఆహ్వానం పనికి అమ్మవారి దివ్య దర్శనాన్ని కల్పించారు అనంతరం మండపంలో వేద ఆశీర్వాదం పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.





# వైభవం కీళ్ళపట్టు చంద్రమౌళీశ్వర స్వామి విశిష్టత

అనేక ఋషిలచే పూజింపబడినది ఈ ఆలయం నగరి కీళ్ళపట్టు గ్రామం అరుల్మీగు త్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వర దేవాలయం మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వానం... నియోజకవర్గం నగరి మున్సిపాలిటీ కీళ్ళపట్టు గ్రామంలో వెలసివున్న అరుల్మీగు త్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వర దేవాలయం ఈ దేవాలయం కొన్ని వందల సంవత్సరాలకు ముందు అష్టల క్ష్మీతో పూజించబడిన అష్టనాగ దేవతలు మరియు అనేక ఋషిలచే పూజింపబడినది ఈ ఆలయం, ఈ ఆలయం పూర్వికమైన ఆలయం నందు వేప, బిల్వ, మఱ్ఱి చేట్టు కొన్ని సంవత్సరములుగా వెలసివున్నది. ఈ ఆలయం ప్రక్కన కోనేరు లో నాగతీర్థం, ఐశర్య తీర్థం వెలసివున్నది. సర్పదోషములు నివారించు దేవాలయం, సకల ఐశర్యాలు కలుగుచేయు ఆలయంగా వెలసివున్నదని పూర్వీకులు తెలుపుతున్నారు. సిద్ధగురువులచే పూజించిన ఆలయం ,కంచి మహా పెరియార్ కోనేరు నందు స్నానం చేసి అభిషేకం చేసుకున్న స్థలం. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజున ఒక్కొక్క అలంకరణ చేయడం జరిగింది. ఈ సంవత్సరం 26 పిబ్రవరి 25 రోజు మహాశివరాత్రి సందర్భంగా నీలకంఠ చరిత్ర అనేక దేవతలు, రాక్షసులు రుద్రాక్ష లతో అలంకరించబడిన సర్పం వాసుకి రూపంలో చేయబడింది. లినీలకంఠ చరిత్ర గురించి తెలుసుకుందాం దేవతలు అమృతం పొందడానికి క్షీరసాగర మథనం జరుపుతారు క్షీరసాగర మథనానికి పూనుకోవడానికి కారణం రాక్షసుల బాధ పడలేక దేవతలు శివుని, బ్రహ్మను వెంట బెట్టుకొని శ్రీ మహావిష్ణువు వద్దకు వెళ్ళి వారి క్లేశాలు చెప్పుకొంటారు. అప్పుడు మహావిష్ణువు వారి మొర ఆలకించి "ఇప్పుడు రాక్షసులు బలంగా ఉన్న కారణం చేత వారితో సఖ్యంగా ఉండండి. వారితో సఖ్యంగా ఉండి క్షీరసాగర మథనం(పాల సముద్రం చిలకండి) జరపండి" అని చెబుతాడు. "ఆ మథనానికి కవ్వంగా మందరగిరి ని వాడండి. త్రాడు గా వాసుకి ని వినియోగించండి. ఆ మథన సమయం లో అమృతం పుడుతుంది. దానిని మీరు ఆరగించి, క్లేశాలు వారికి మిగల్చండి" అని విష్ణువు సెలవి స్తాడు. ఆమాటలు విని, దేవతలు ఆనందించి వారివారి గృహాలకు వెళ్ళిపోతారు.



కొంతమంది రాక్ష సులు దేవతా సంహారానికి ముందుకువస్తుంటే బలి చక్రవర్తి వారిని వారిస్తాడు. ఆ తరువాత అలా కాలం వెళ్లబుచ్చుతున్న సమయంలో ఒకరోజు ఇంద్రుడు రాక్ష సులకు క్షీరసాగర మథనం జరిపితే అమృతం పుడుతుందని, అమృతం సేవిస్తే మృత్యువు దరి చేరదని చెబుతాడు. దీనితో ప్రేరితులైన రాక్షసులు క్షీరసాగర మథనానికి ముందుకు వస్తారు. లిక్షీరసాగర మథనం ప్రారంభించడం మందరగిరిని త్రవ్వి తీసుకొని రాగా అది మహాభారమైనదై క్రింద పడబోతే శ్రీ మహా విష్ణువు గరుడారూఢుడై వచ్చి, మందరగిరిని క్షీర సాగరములో వదిలాడు. వాసుకిని ప్రార్థించి వాసుకికి అమృతంలో భాగమిస్తామని చెప్పి, ఒప్పించి దాని రజ్జుగా చేసి పాలసముద్రాన్ని చిలకడం ప్రారంభించారు. ఆలా చిలకడం ప్రారంభించేటప్పుడు దేవతలు వాసుకి పడగ వైపు నడిచారు. దానితో రాక్షసులు కోపించి తోక వైపు నిలబడి చిలికే నీచులమా అని అనగా దేవతలు తోక పట్టుకొని చిలకడానికి అంగీకరించారు. ఆ విధంగా చిలుకుతుండగా ఆ మంధరగిరి క్రిందనిలిచే ఆధారము లేక క్షీరసాగరము లోనికి జారిపోతుండగా శ్రీ మహావిష్ణువు కూర్మావతారము ఎత్తి, ఆ పర్వతాన్ని తన వీపు మీద ఉంచుకొన్నాడు. మంధరగిరితో మథనం జరుపుతుండగా విపరీతమైన రొద వచ్చింది. ఆరొదకు ఎన్నో జీవరాశులు మరణించాయి. లిహాలాహలం పుట్టడం- శివుడు ఆ మహావిషాన్ని సేవించడంలిక్షీరసాగరమథనం దృశ్యం..అలా చిలుకుతుండగా ముందు హాలాహలం పుట్టింది. ఆ హాలాహలం సర్వాన్ని నాశనం చేస్తుంటే దేవదానవులకు తోచక బ్రహ్మ వద్దకు వెళ్తారు. బ్రహ్మ విష్ణువు వద్దకు అక్కడ నుండి కైలాసంలో ఉన్న శివుడి వద్దకు వెళ్ళి, క్షీరసాగర మథనం జరుపుతుండగా వచ్చినదానిని అగ్రతాంబూలంగా స్వీకరించుమని ప్రార్థించగా శివుడు హాలాహలం అని గ్రహించి పార్వతితో సేవించమంటావా అని అడుగగా సకల సృష్టిని రక్షించడానికి సేవించమని చెబుతుంది. అప్పుడు శివుడు ఆ గరళాన్ని తీసుకొని తన కంఠంలో ఉంచుకొన్నాడు. గరళాన్ని కంఠంలో ఉంచుకోవడం వల్ల గరళకంఠుడు అయ్యాడు. కాని, గరళం శివునిలో విపరీతమైన వేడిని, తాపాన్ని పుట్టించడం ప్రారంభించింది. దానిని తట్టుకోవడం కోసం నిత్యం నెత్తి పైన నీళ్లు అభిషేకించుకుంటూ ఉండడమే మందు. అక్కడికీ తాపం అణగడానికి క్షీరసాగర మథనం లోనుంచి పుట్టిన చంద్రుడిని శివుడు తలపైన పెట్టుకొన్నాడుబీ గంగమ్మతల్లిని నెత్తిపైన ఉంచుకొన్నాడు. అయినా తాపం ఇబ్బంది పెడుతోనే ఉంటుందిట శివుడిని. కనుకనే, భక్తులు శివలింగానికి నిత్యం ఉదకాభిషేకం చేస్తూ ఉంటారు. మహాశివరాత్రి రోజు ఆరుకాల పూజ ,ఉమమహేశ్వర కళ్యాణోత్సవం వైభవంగా జరుగును. ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదానం జరుగును. కావున భక్తులందరూ విచ్చేసి స్వామి వారిని దర్శించి స్వామి వారి అనుగ్రహము పొందాలని ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు కోరారు.

**- నగరి మేజర్న్యూస్**



## సిడి కంద్రిగ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం సిడి కంద్రిగ సచివాలయాన్ని ఎంపీడీవో చంద్రమౌళి ఆకస్మికంగా తనిఖీ అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ నిర్వహించి సిబ్బంది మరియు పిల్లల హాజరు, పౌష్టికాహారము గురించి తనిఖీ చేశారు. అదేవిధంగా గ్రామ సచివాలయము సిబ్బంది హాజరు పరిశీలించి గ్రామాలలో నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేల ప్రోగ్రెస్స్ గురించి తెలుసుకొని తగు సూచనలిచ్చారు. గ్రామములోని తాగునీటి సరఫరా గురించి సర్పంచ్ మరియు కార్యదర్శులతో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య ఉన్నట్లయితే తక్షణమే అధికారులు దృష్టి తీసుకోవాలని వారు సూచించారు. సచివాలయంలో రికార్డ్ పరిశీలించారు. ప్రజల వద్ద నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపు బీసీ కార్పొరేషన్ రుణాల లబ్దిదారులకు ఇంటర్వ్యూలు



**పెనుమూరు, మేజర్ న్యూస్:** మండలంలో బీసీ కార్పొరేషన్ రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 27వ తేదీన పెనుమూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం నుండి కలవగుంట, చార్వా గాని పల్లి, స్వామి రెడ్డిపల్లి, రామకృష్ణాపురం, తాటిమాగులపల్లి పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న ఫారంతో పాటు, వర్జినల్ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన సూచించారు.

## అప్కాస్ రద్దును నిలుపుదల జేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆప్కాస్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనిని ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే నిర్ణాయన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, నాయకులు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావుకు వినతి పత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు లబ్ది చేకూరుతుందని భావిస్తే చివరకు ఆప్కాస్ రద్దుచేసి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగిస్తారని కలలో కూడా ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రివర్గం చేసిన నిర్ణయం తక్షణమే ఉపసంహరించుకోవాలని, మున్సిపల్ కార్మికులను అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపినాథ్, గౌరవాధ్యక్షులు జోగి, శివకుమార్, పట్టణ కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు బి.వి.రమణయ్య, ఎస్.సురేష్ పాల్గొన్నారు.




## శివయ్య భక్తులకు వాటర్ బాటిల్స్. బిస్కెట్లు విరాళం

**- పీ కార్తీక్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం విజయభాస్కర్ మెడికల్స్ అధినేత పి కార్తీక్ రెడ్డి భక్తులకు పంపిణీ కొరకు పదివేల రూపాయలు విలువ చేసే బిస్కెట్లు. వాటర్ బాటిల్స్ ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. రంగినేని చెంచయ్య నాయుడు. బి మధుసూదన్ రావు లకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పవిత్రత,ప్రశాంతత,పరిరక్షణ ధ్యేయంగా..

# తిరుమల పరిరక్షణ సైన్యం ఏర్పాటు

**-కోలా లక్ష్మీపతి**




**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** తిరుమల కొండపై ఇష్టానుసారంగా తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా..స్థానికులుగా మేము ఉనికి కోల్పోయి కొండపై పవిత్రత ప్రశాంతత కరువై పరిరక్షణ ప్రమాదకరంగా మారిందని ఇక్కడ పుట్టి పెరిగిన స్థానికులుగా తిరుమలను కాపాడుకునే బాధ్యతతో మొదటగా మేము సంఘటితంగా "తిరుమల పరిరక్షణ సైన్యం"గా ఏర్పడ్డామని తిరుమల స్థానికుడు కోలా లక్ష్మీపతి అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్క్లబ్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తిరుమల శ్రీవారి ఆలయం అభివృద్ధి కోసం దశాబ్దాల తరబడి కొండపై నివసిస్తున్న స్థానికులైన మేము మా స్థలాలు ఇతరత్రా వాటిని టిటిడి అభివృద్ధి కోసం అప్పగించి, ప్రత్యామ్నాయంగా జీవనోపాధి క్రింద షాపులు,హాకర్ లైసెన్సు బాలాజినగర్ లో ఇండ్లు కేటాయించారు. అప్పటి నుండి కూడా టిటిడి ధర్మకర్తల మండలితో పాటు ఉన్నతాధికారులు అందరూ కూడా తిరుమల స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చి కొండపై అన్నింటిలోనూ అవకాశాన్ని స్థానికులకే ఉండేలా చేశారు. అటు తర్వాత గత 6 ఏళ్లుగా ఈవిధానానికి స్వస్తి పలికి స్థానికులకు ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా స్థానికేతరులందరికీ రాజకీయ ఒత్తిడిలతో కొండపై పలు విధాలుగా స్థానం కల్పించడంతో స్థానికులైన మేము జీవనోపాధి కోల్పోయి మా ఉనికి ప్రమాదంలో పడింది. పైగా ప్రస్తుత టిటిడి యాజమాన్యం తిరుమల కొండపై స్థానికులకు మాత్రమే అవకాశం కల్పించాలనే నిర్ణయాన్ని పట్టించుకోవడం లేదు. ఫలితంగా టిటిడి రెవెన్యూ,పంచాయితీ విభాగం పూర్తిగా అవినీతిమయమై ఇష్టారాజ్యంగా వందలాది తట్టలు, హాకర్ లైసెన్సు విచ్చలవిడిగా కొండపై వెలిశాయి. ప్రతినిత్యం ఏదోఒకచోట లైసెన్సులు లేకుండానే పంచాయితీ,రెవెన్యూ, విజిలెన్స్,ఆరోగ్యశాఖ విభాగం అధికారులు అనధికారికంగా తట్టలు పెట్టిస్తూనే వున్నారు. ఈవిధంగా వ్యవహరించుకుంటూ పోతే తిరుమలలో స్థానికేతరుల ప్రాబల్యం పెరిగిపోయి అసాంఘిక శక్తుల ప్రమేయంతో ప్రమాదకరమైన పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది. దీనికి మీరు పూర్తిగా తిరుమల ప్రక్షాళన మొదలు పెట్టాల్సిన అవసరం ఉంది. దీనికి మావంతుగా స్థానికుల సహకారం సంపూర్ణంగా ఉంటుంది. ఇకపై అనధికారికంగా ఎటువంటి ఆక్రమణలకు పాల్పడినా తిరుమల పరిరక్షణ సైన్యంగా మా ముఖ్య సైనికులు అడ్డుకుంటామని. చట్టపరంగా కూడా చర్యలు తీసుకునేందుకు పూనుకుంటామని కోలా లక్ష్మీపతి వివరించారు. మరో ముఖ్య సైనికుడు వి.కృష్ణ,కే.హరిప్రసాద్,వాసుదేవన్ లు మాట్లాడుతూ పాలకమండలి ఉన్నతాధికారులు తిరుమలలో టిటిడి రెవెన్యూ పంచాయతీ విభాగం అవినీతి కారణంగా సంస్థ ఉనికి ప్రమాదకరంలో పడిందని అన్నారు. దయచేసి ప్రక్షాళన మీరు మొదలు పెడితే మావంతు సహకారం అందించడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. తిరుమలలో ఆక్రమణలు అనధికారిక తట్టలపై ఫిర్యాదు చేసినప్పుడల్లా దుకాణాలపై కక్ష తీర్చుకునేలా దాడులు నిర్వహించడం ఇబ్బందులకు గురి చేయడం పంచాయతీ రెవిన్యూ విభాగానికి పరిపాటిగా మారిందన్నారు. ఇకపై కొండపై రాజకీయ ఒత్తిడితో పంచాయతీ రెవిన్యూ విజిలెన్స్ ఆరోగ్య శాఖ ఎవరైనా సరే అనధికారికంగా తట్టలు పెట్టాలని చూస్తే తిరుమల పరిరక్షణ సైన్యం మూకుమ్మడిగా అడ్డుకుంటుందని హెచ్చరించారు. తిరుమల పరిరక్షణ కోసం దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు నిర్వహించేందుకు 250 మంది సభ్యులతో ఏర్పడిన తిరుమల పరిరక్షణ సైన్యం 15 మంది ముఖ్య సైనికులతో కార్యాచరణ కు దిగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య సైనికులు ఎమ్.వేలు,, కె. ప్రహ్లాద, పి.భాస్కర్, జి.వరప్రసాద్, కె.వెంకటేశ్వర్లు,పొన్నా నాగరాజు పి.త్రిలోక్ కుమార్, ఎం.మణి, ముని నాయుడు, చెంజి సురేష్, ఎం.ఆర్.బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరులో జాబ్ మేళా

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్ డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా ఫిబ్రవరి నెల 28 వ తేదిన శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఎంప్లాయిమెంట్ కార్యాలయం చిత్తూరులో ప్రభుత్వ ఐటిఐ పుంగనూరు కళాశాలలో నందు నిర్వహించే జాబ్ మేళాలను ఉద్యోగ అర్హత కలిగిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ ఎంప్లాయిమెంట్ కార్యాలయం చిత్తూరులో క్రియా నెక్స్ట్ వెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీస్ లిమిటెడ్,ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు ప్రభుత్వ ఐటిఐ పుంగనూరు కళాశాలలో అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు జాబ్ మేళాలో పాల్గొంటున్నారని, కనీస విద్యార్థత ఎస్ ఎస్ సి, ఇంటర్, ఐ టి ఐ డిగ్రీ ఫెయిల్, పాస్ అయిన 18 సం.లు నుండి 30 సం.లు మధ్య వయస్సు కలిగిన స్త్రీ పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని, మరిన్ని వివరాల కోసం చిత్తూరు నందు లోకేష్9963561755, పుంగనూరు నందు సుబ్రమణ్యం 7780599208, సంప్రదించాలని,ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి జి పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు.

## కొనసాగుతున్న సబ్సిడీ రుణాల దరఖాస్తుల పరిశీలన

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు పొందేందుకు వేసిన దరఖాస్తుల పరిశీలన కొనసాగుతున్నదని డిప్యూటీ కమిషనర్ ఆమరయ్య తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని బి.సి., కాపు, క్షత్రియ, రెడ్డి, కమ్మ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలకు పలువురు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీరందరి దరఖాస్తులను రెండు రోజులుగా స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు వివిధ బ్యాంకుల ప్రతినిధులచే పరిశీలన చేస్తున్నామని తెలిపారు. 26 వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా సెలవు ఉంటుందని, 27 వ తేదీ తిరిగి ఈ దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు దారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం తమ వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. విశ్వనాథ రెడ్డి, మెప్మా సూపరింటెండెంట్ గాలి సుధాకర్, సి.ఎం.ఎం లు కృష్ణవేణి, సి.ఎం.ఎం సోమకుమార్, బ్యాంకుల ప్రతినిధులు తదితర పాల్గొన్నారు.





## వైభవంగా ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

**తడ మేజర్ న్యూస్:** మండలంలోని చిన్న మాంబట్టు గ్రామంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ గంగా అన్నపూర్ణేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం నందు శివరాత్రి మహోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు విద్యుత్ దీప అలంకరణలతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు మహాశివరాత్రి ఉత్సవ కమిటీ చైర్మన్ కామిరెడ్డి వెంకు రెడ్డి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు మహాశివరాత్రి ఉత్సవాలు ఐదు రోజులపాటు కన్నుల పండుగగా నిర్వహిస్తారు మొదటిరోజు మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో గంగమ్మ గుడి నుండి మేళ తాళాలతో పాల్బూరి మోహన్ రావు, శేఖర్ రావు అమ్మవారికి సారె తీసుకొచ్చి సమర్పించారు అనంతరం ఉత్సవ కమిటీ చైర్మన్ కామిరెడ్డి వెంకు రెడ్డి ప్రసూనమ్మ దంపతులచే ధ్వజారోహణ నిర్వహించారు అనంతరం విగ్నేశ్వర పూజ, గరుడ పూజ, కంకణధారణ విగ్నేశ్వర హెూమం కలశ పూజ లక్ష్మీ పూజ నవగ్రహ హెూమం సుదర్శన హెూమం మొదలగు పూజలు ఆలయ అర్చకులు నూతలపాటి మల్లికార్జున శర్మ చేతుల మీదగా పూజలు నిర్వహించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి మమత శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు గ్రామ పెద్దలు వేనాటి జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేనాటి రాజారెడ్డి, వేనాటి బాలి రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు చిల్లకూరు సురేష్ రెడ్డి, కామిరెడ్డి పాండురంగారెడ్డి, కామిరెడ్డి రమణారెడ్డి ఎన్నారై ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు శివరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు